క్లుప్తంగా

తిరుపతమ్మ దేవాలయానికి ఏసీ వితరణ



ఏసీ అందజేస్తున్న కృష్ణయాదవ్

కామేపల్లి: తాళ్లగూడెంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన పుచ్చకాయల కృష్ణయాదవ్‌-భద్రమ్మ దంపతులు రూ.50 వేలు విలువ చేసే ఏసీని ఆదివారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి ప్రసాద్‌, చిన్న వెంకటేశ్వర్లు, కోటయ్యయాదవ్‌, వెంకటకృష్ణ, వంశీయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



పరికలబోడుతండాలో అక్షింతలతో భక్తులు

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం, పరికలబోడుతండాలో అయోధ్య రామ మందిరం నుంచి తీసుకొచ్చిన అక్షింతలను ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో వేర్వేరుగా ఆదివారం అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సైదారావు, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

ఖమ్మం మామిళ్లగూడెం: బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం బీకేబజార్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన భార్య జ్యోతి పేరు మీద గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కొంతమంది ఆక్రమణకు గురి చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి జ్యోతి, ఎల్‌హెచ్‌పీఎస్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్‌ భద్రునాయక్‌, జిల్లా నాయకుడు సుధాకర్‌ పాల్గొన్నారు.

పరామర్శ..

కామేపల్లి: కామేపల్లి గ్రామానికి చెందిన భూక్యా లాలునాయక్‌, లావుడ్యా లింగమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ఇన్‌కంటాక్స్‌ కమిషనర్‌ లావుడ్యా జీవన్‌లాల్‌ ఆదివారం పరామర్శించారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్‌ అజ్మీర రాందాస్‌నాయక్‌ను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతోటి అచ్చయ్య, అజ్మీర వీరన్న, మల్లెంపాటి శ్రీనివాసరావు, ఉమాశంకర్‌, కిషోర్‌కుమార్‌, అనిఫ్‌, రోశయ్య, ఉపేందర్‌, కోటి, కరుణ్‌ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరు కారం
వినోద	సైంధవ్‌
సాయిరాం	నా సామిరంగ,గుంటూరు కారం
ఆదిత్య	గుంటూరు కారం
శ్రీనివాస	గుంటూరు కారం
సుందర్‌	హనుమాన్‌

- ఖమ్మంగాంధీచౌక్‌

ఖమ్మం రైతుబజార్‌, సమీకృత మార్కెట్‌

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	32
వంకాయ	36		20
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	50		20
కాకర	50	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	68	తోటకూర	2
దొండ	24		10
పొట్లకాయ	46	గోంగూర	23
చిక్కుడు	110		10
గోరుచిక్కుడు	50	మెంతికూర	3
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్‌	36	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		30
చామగడ్డ	56	పుదీన	1
క్యారెట్‌	46		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

ఖమ్మంగాంధీచౌక్‌: ఖమ్మం బాలల సదనంలో భోగి మంటలు



భోగి.. వైభోగం!



తెలుగు లోగిళ్ల ముంగిట ముచ్చటైన ముగ్గులతో ఆడపడుచుల సందడి మొదలైంది. మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజు ఆదివారం భోగి వేడుకలను ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే భోగి మంటలు వేసి, అందమైన రంగవల్లులు దిద్ది, గొబ్బెమ్మలను పెట్టారు. గొబ్బెమ్మలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేసి ఆడిపాడారు. పెద్దలు చిన్న పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. గంగిరెద్దుల ఆటలతో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. - సాక్షి నెట్‌వర్క్‌



కామేపల్లి: తాళ్లగూడెంలో భోగి మంటలు



ఖమ్మంగాంధీచౌక్‌: రైతు సంఘం నేత నల్లమల వెంకటేశ్వరావు ఇంటి వద్ద..




తిరుమలాయపాలెం: పాతర్లపాడులో భోగిపండ్లు పోస్తున్న దృశ్యం



ఖమ్మంఅర్బన్‌: రోటరీనగర్‌లో ముగ్గు వేస్తున్న మహిళ



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో..



ఖమ్మంలోని ముస్తఫానగర్‌లో రంగులు వేస్తున్న మహిళ



ఖమ్మంగాంధీచౌక్‌: పిల్లలపై రేగిపండ్లు పోసి ఆశీర్వదిస్తున్న పెద్దలు



భోగి ముగ్గులో గొబ్బెమ్మ పెట్టి పూలు వేసి పూజలు చేస్తున్న మహిళలు



కూసుమంచి: నర్సింహులగూడెంలో గంగిరెద్దుకు పూజలు చేస్తున్న మహిళ



ముగ్గు వేసి రంగులు అద్దుతున్న యువతులు



ఖమ్మంలో భోగి మంటల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తున్న మహిళలు



నేలకొండపల్లి: భోగి మంటల వద్ద యువత సందడి

వైభవంగా గోదాదేవి కల్యాణం

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదారంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. తొలత విశ్వక్సేన, ఆరాధన, పుణ్యాహవచనం, మాంగళ్యధారణ, అక్షతారోహణం, మాలమార్పిడి కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతుల్లో అర్చకులు, పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణ ఘట్టాన్ని తిలకించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్‌



కూసుమంచి: జీళ్లచెరువులో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



ఖమ్మంఅర్బన్‌: యూపీహెచ్‌ కాలనీలోని శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..



ఖమ్మంగాంధీచౌక్‌: రంగనాయకుల గుట్టపై ఉత్సవ మూర్తులను తీసుకువస్తున్న అర్చకులు



నేలకొండపల్లి: రాజేశ్వరపురం కల్యాణంలో పాల్గొన్న సర్పంచ్‌ దండా పుల్లయ్య, తదితరులు



రఘునాథపాలెం: చిమ్మపుడి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో..



ఖమ్మంఅర్బన్‌: టేకులపల్లిలోని గోశాల దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్‌ పాలన

కామేపల్లి: తెలంగాణలోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే కాంగ్రెస్‌ పార్టీ పాలన కొనసాగుతుందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్‌ పేర్కొన్నారు. కామేపల్లి సీనియర్‌ నాయకుడు భూక్యా లాలునాయక్‌ ఇటీవల మృతి చెందగా ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి లాలునాయక్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించాక మాట్లాడారు. లాలునాయక్‌ మృతి పార్టీకి తీరని లోటన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్‌ ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్‌ అభ్యర్థులు విజయం సాధించి కాంగ్రెస్‌ విజయకేతనం ఎగరవేయడం ఖాయమన్నారు. ప్రతి కాంగ్రెస్‌ కార్యకర్త అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీ గెలుపు కోసం పని చేసిన విధంగానే పార్లమెంట్‌ ఎన్నికల్లో పని చేయాలని, కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, ఏపూరి మహేందర్‌, దమ్మలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, దొడ్డిగర్ల సుందరం, సిరపురపు రవి, దేవండ్ల రామకృష్ణ, కోడెం సులోచన, లకావత్‌ సునీత తదితరులు పాల్గొన్నారు.



లాలునాయక్‌ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పోరిక బలరాంనాయక్‌

ఉత్సాహంగా పోటీలు..

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలాల్లో యువతను అన్నిరంగాల్లో ప్రోత్సహించేందుకు వివిధ సంఘాలు, ట్రస్ట్‌ ఆధ్వర్యాన ఆదివారం పలు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రారంభించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం..



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ శ్రీధర్‌

రఘునాథపాలెం: మండలంలోని భద్యాతండాలో గ్రామ యూత్‌ ఆధ్వర్యాన రెండు రోజుల పాటు నిర్వహించనున్న మండలస్థాయి కబడ్డీపోటీలు పోటీలను రఘునాథపాలెం సీఐ శ్రీధర్‌ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌ ఉపాధ్యక్షుడు బానోత్‌ కోటేశ్‌నాయక్‌, దేవిలాల్‌, గౌస్‌, కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా ముగ్గుల పోటీలు..



నేలకొండపల్లి: అనంతనగర్‌లో ముగ్గుల పోటీలు

నేలకొండపల్లి/ఖమ్మంరూరల్‌/రఘునాథపాలెం: నేలకొండపల్లి మండలంలోని కోనాయిగూడెంలో సర్పంచ్‌ పెంటమళ్ల పుల్లమ్మ ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించగా.. తిగుళ్ల భాస్కర్‌, శ్రీ సీతారామ టౌన్‌షిప్‌ డెవలపర్స్‌ ప్రతినిధులు రంగిశెట్టి వెంకటప్పయ్య, రావెళ్ల కృష్ణారావులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతేకాక మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు ఎస్సై బి.సతీష్‌ బహుమతులు అందించారు. ఖమ్మంరూరల్‌ మండలం వరంగల క్రాస్‌రోడ్‌లోని ఓరుగంటి నగర్‌, వెంపటినగర్‌లలో ఏఐవైఎఫ్‌ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీలను సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేశ్‌ ప్రారంభించారు. అలాగే రఘునాథపాలెం మండలం పాపటపల్లిలో గ్రామస్తుల ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు సర్పంచ్‌ చెన్నబోయిన ముత్తమ్మ, ఉపసర్పంచ్‌ వెంకటనారాయణ, కూరాకుల గోపి, నగేష్‌, బాబు, రవీందర్‌, కొండపర్తి నాగేశ్వరరావు, పావురాల ఉషా బాబు, సైదులు, మల్లికార్జున్‌ రావు, సంజీవరావు లక్ష్మణ్‌, వెంకట్‌, తదితరులు అందించారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ..



పతంగులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్‌: నగరంలో సీపీఐ ఆధ్వర్యాన ఆదివారం చిన్నారులకు పతంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్‌ సలాం మాట్లాడగా.. పార్టీ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, ఎస్‌కె.చానా, జ్వాలా నరసింహారావు, ఫక్రుద్దీన్‌ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌ కిట్లు అందజేత..



సాయిగణేశ్‌నగర్‌లో కిట్లను అందిస్తున్న దయాకర్‌రెడ్డి

కూసుమంచి/ఖమ్మంరూరల్‌: పొంగులేటి చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో యువ క్రీడాకారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్‌ కార్యాలయ ఇన్‌చార్జ్‌ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆదివారం క్రికెట్‌ కిట్లను అందించారు. కూసుమంచి మండలం గురువాయిగూడెం, ఖమ్మంరూరల్‌ మండలం సాయిగణేశ్‌నగర్‌లో ఆయన క్రీడాకారులకు అందజేయగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్‌ నాయకులు బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి రమేశ్‌రెడ్డి, బానోత్‌ సత్యం, సారబుడ్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బహుజన కమ్యూనిస్టు పార్టీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఖమ్మంలోని పూలే అంబేడ్కర్‌ అధ్యయన వేదిక కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పాడకంటి రాంబాబు, పూలే అంబేడ్కర్‌ అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షుడు దమాల వెంకటేశ్వర్లు, దినేశ్‌, లింగబోయిన లక్ష్మణ్‌, కిసాన్‌నాయక్‌, రామారావు, అంతోని, సురేశ్‌, మల్లేశ్‌, ప్రభాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ఎదుళ్లచెరువు..



బోనాలతో వెళ్తున్న మహిళలు

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువులో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యాన మేళతాళాలు, డప్పు నృత్యాలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగతో పాటు భోగి కావడంతో గ్రామంలో ప్రత్యేక సందడి నెలకొంది.

ఆలయాలు శుభ్రం చేసిన నేతలు



శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నేతలు

ఖమ్మం మామిళ్లగూడెం: రామమందిర ప్రతిష్ఠ సమయానికి అన్ని దేవాలయాలు శుభ్రం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునివ్వగా.. ఆదివారం బీజేపీ నేతలు ఖిల్లా బజార్‌లోని శ్రీదేవి, భూదేవి, శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈ.వీ.రమేశ్‌ మాట్లాడగా.. జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్‌, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, నాయకులు బండారు శ్రీనివాసరావు, ఆకుల మురళి, నాగ, సంతోశ్‌, ఖాదర్‌, దేవాలయ భక్తమండలి అధ్యక్షురాలు సరోజినీదేవి, ఉమా, మంజుల, భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా బొమ్మలు!



నగరంలోని పలు ప్రధాన రహదారి వెంట విక్రయాలకు ఉంచిన వివిధ రకాల బొమ్మలు అందరిని ఆకట్టుకున్నాయి. దేవుడి బొమ్మలతో పాటు ఇంట్లో వినియోగించే వివిధ రకాల విగ్రహాలను తయారు చేసి నగరంలోని ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్‌ డిగ్రీ కళాశాల నుంచి సర్దార్‌ పటేల్‌ స్టేడియం వరకు ఇదిగో ఇలా రహదారి వెంట సైజును బట్టి రూ.150 నుంచి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు. వారు ఒక్కో రోజు ఒక్కో ప్రాంతంలో(రద్దీ ఎక్కువగా ఉండేవి) విక్రయిస్తున్నారు. - ఖమ్మం సహకారనగర్‌